వైఎస్సార్ సీపీలోకి 25 కుటుంబాలు



వైఎస్సార్ సీపీలో చేరుతున్న వారికి పార్టీ కండువాలు వేసి ఆహ్వానిస్తున్న బూచేపల్లి వెంకాయమ్మ, చుండూరి రవిబాబు

కొత్తపట్నం: కూటమి ప్రభుత్వ ఏడాది పాలనలో ప్రజా వ్యతిరేక విధానాలతో విసుగుచెందిన కొత్తపట్నం మండలం పాదర్తి గ్రామంలోని 25 కుటుంబాల వారు మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలనే బాగుందంటూ వైఎస్సార్ సీపీలో చేరారు. ఆదివారం రాత్రి కొత్తపట్నంలో నిర్వహించిన బాబు ష్యూరిటీ – మోసం గ్యారంటీ కార్యక్రమం అనంతరం పాదర్తి గ్రామానికి చెందిన 25 కుటుంబాల ప్రజలు వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు, ఎంపీపీ లంక పోతు అంజిరెడ్డి, చిట్టేటి వెంకటకృష్ణ ఆధ్వర్యంలో వైఎస్సార్ సీపీలో చేరగా, వారికి జిల్లా పరిషత్ చైర్పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, పార్టీ ఒంగోలు నియోజకవర్గ సమన్వయకర్త చుండూరి రవిబాబు పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. పార్టీ అభివృద్ధికి అందరూ కృషి చేయాలని, తాము అండగా ఉంటామని బూచేపల్లి వెంకాయమ్మ హామీ ఇచ్చారు. పార్టీలో చేరిన వారిలో నల్లూరి జాలరామ్, సర్వేపల్లి అనిత్, గువ్వల రాఘవేంద్ర, గోపి, సుబ్రహ్మణ్యం, గరటయ్య, వెంకటసుబ్బయ్య, పెద్ద సుబ్బారావు, కాకి వెంకట్రావు, చెరుకూరి వెంకట్రావు, వడ్డమూడి ఇమ్మానియులు, మిండా గోపి, వీరేపల్లి వెంకయ్య, సర్వేపల్లి అజయ్, కాకి అశోక్, కాకి రాంబాబు, కె.వెంకటేశ్వర్లు, కాకి నాగ, తాడి నాగరాజు, కాకి వెంకటేష్, శ్రీనివాసులు, గురవయ్య, చిట్టేటి సాయి, చెరుకూరి గణేష్, తదితరులు ఉన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ రైతు విభాగం జోనల్ ప్రెసిడెంట్ ఆళ్ల రవీంద్రరెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు సైకం లక్ష్మీశారద, మాజీ సర్పంచ్ దాచూరి గోపాల్‌రెడ్డి, మహిళా విభాగం మండల అధ్యక్షురాలు రమాదేవి పాల్గొన్నారు.

స్మార్ట్ మీటర్లను ఆపకపోతే ఎమ్మెల్యేలను అడ్డుకుంటాం

ఒంగోలు టౌన్: సుపరిపాలనలో తొలి అడుగు అంటూ వస్తున్న ఎమ్మెల్యేలను స్మార్ట్ మీటర్లను బిగించకుండా ఆపివేయాలని కోరుతామని, లేకపోతే ప్రజలను చైతన్యవంతులను చేసి ఎమ్మెల్యేలు, మంత్రులను అడ్డుకుంటామని సీఐటీయూ నగర ఉపాధ్యక్షుడు జి.రమేష్, ఐఎఫ్‌టీయూ నాయకులు రాజశేఖర్, ఏఐఎఫ్‌టీయూ నాయకులు ఎంఎస్ సాయి చెప్పారు. టీడీపీ అధికారం వచ్చిన తరువాత కూటమి ప్రోద్బలంతో స్మార్ట్ మీటర్లు బిగిస్తున్నారని, దీన్ని ప్రజలందరూ అడ్డుకోవాలని పిలుపునిచ్చారు. సోమవారం నగరంలోని 48, 49 డివిజన్లలో స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా ఇంటింటికీ తిరిగి కరపత్రాలను పంపిణీ చేశారు. ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో స్మార్ట్ మీటర్ల వలన కలిగే కష్టనష్టాలను ప్రజలకు వివరించి చెప్పారు. అనంతరం వారు మాట్లాడుతూ టీడీపీ నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం అదానీ మీటర్లను బిగించడానికి అత్యుత్సాహం చూపుతోందని విమర్శించారు. దీని వలన ప్రజలపై అదనపు భారం పడుతోందన్నారు. ప్రజల సొమ్మును కొల్లగొట్టి అదానీకి అప్పగించే కుట్రలు జరుగుతున్నాయని ధ్వజమెత్తారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఒకమాట, అధికారంలో ఉన్నప్పుడు మరోమాట మాట్లాడుతున్న కూటమి పాలకుల వైఖరి సరైంది కాదని తప్పుపట్టారు. కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు చీకటి శ్రీనివాసరావు, జి.ఆదిలక్ష్మి, టీవీ సుబ్బారావు, వీరాస్వామి, రాంబాబు, మాలకొండయ్య, భీష్మచారి తదితరులు పాల్గొన్నారు.

స్మార్ట్ మీటర్లను అడ్డుకోవాలి

చీమకుర్తి: స్మార్ట్ మీటర్ల ఏర్పాటును ఎక్కడికక్కడ అడ్డుకోవాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు కాలం సుబ్బారావు పిలుపునిచ్చారు. సోమవారం చీమకుర్తి సీపీఎం కార్యాలయంలో నిర్వహించిన సీఐటీయూ మండల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజలపై విద్యుత్ భారాలు మోపేందుకు ప్రభుత్వాలు పూనుకున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. వచ్చే నెల 5వ తేదీ విద్యుత్‌శాఖ కార్యాలయం వద్ద నిర్వహించే ధర్నాను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

మోసం చేయడం బాబు నైజం

- వైఎస్సార్ సీపీ ఒంగోలు నియోజకవర్గ ఇన్‌చార్జ్ చుండూరి రవిబాబు



మాట్లాడుతున్న చుండూరి రవిబాబు

ఒంగోలు సిటీ: రాజకీయాల్లో 40 ఏళ్ల అనుభవం అంటూ గొప్పలు చెప్పుకుంటున్న చంద్రబాబు నైజం మోసపూరిత రాజకీయమేనని వైఎస్సార్ సీపీ ఒంగోలు నియోజకవర్గ ఇన్‌చార్జ్ చుండూరి రవిబాబు అన్నారు. ఒంగోలులోని 46వ డివిజన్‌లో వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలతో సోమవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రవిబాబు మాట్లాడుతూ 2024 ఎన్నికల సమయంలో కూటమి నాయకులు సూపర్‌సిక్స్ హామీలంటూ ఊదరగొట్టి ప్రజలను నమ్మించి ఓట్లు వేయించుకున్నారన్నారు. తీరా గద్దెనెక్కి ఏడాది దాటినా ఒక్క పథకం కూడా సక్రమంగా అమలు చేయకుండా ప్రజలను నిలువునా మోసం చేశారని విమర్శించారు. మహిళలు, రైతులు, విద్యార్థులకు కూటమి ప్రభుత్వం తీరని అన్యాయం చేస్తోందని మండిపడ్డారు. అబద్ధాలకు బ్రాండ్ అంబాసిడర్ చంద్రబాబు అని ఎద్దేవా చేశారు. ఎన్నికల ముందు 143 హామీలిచ్చి 13 నెలలు దాటినా ఒక్కటి కూడా అమలు చేయకుండా నిత్యం ప్రతిపక్ష నాయకులపై కేసులు పెడుతున్నారన్నారు. కూటమికి గుణపాఠం చెప్పేందుకు ప్రజలు సిద్ధం కావాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ ప్రచార కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు కాకుమాను రాజశేఖర్, ఒంగోలు నగర అధ్యక్షుడు కఠారి శంకరరావు, మాజీ ఎమ్మెల్యే కసుకుర్తి ఆదెన్న, నాయకులు దామరాజు క్రాంతికుమార్, ఓబుల్‌రెడ్డి, వెన్నపూస వెంకటేశ్వరరెడ్డి, మహిళా నాయకులు రజని, అప్సర, వాణి, మేరీ, శోభలత, ప్రసన్న, విజయ్ దేవా, శ్రీకాంత్, పీటర్, బుజ్జి, కరుణ, ఆవుల అనీల్, హరిప్రసాద్, కోటిరెడ్డి, కోల వెంకటప్రసాద్, వర్ధన్, విజయ్‌కుమార్, వెంకటరావు, సుదర్శన్, కోటి, మార్క్, చింటు, బాల, రవి, చెన్నకేశవ, నారాయణ, సత్యం, రమేష్, మహేష్, నవీన్, రాయుడు, సమీర్, వేణు, రాజు, వెంకటనారాయణ, మణి, మనోజ్, తదితరులు పాల్గొన్నారు.

విప్లవ యోధుల స్ఫూర్తితో పోరాటాలు

ఒంగోలు టౌన్: విప్లవ కమ్యూనిస్టు యోధుల స్ఫూర్తితో ప్రజా పోరాటాలు నిర్మిస్తామని, దేశంలోని నిరుపేద ప్రజలందరినీ ఏకతాటిపైకి తీసుకొచ్చి హక్కుల సాధన కోసం ఉద్యమాలు చేపడతామని ఓపీడీఆర్ రాష్ట్ర అధ్యక్షుడు చావలి సుధాకర్ అన్నారు. భారత విప్లవ కమ్యూనిస్టు యోధులు తరిమిల నాగిరెడ్డి, దేవలపల్లి వెంకటేశ్వరరావు, చారు మజుందార్, ఉసాల వర్ధంతిని సోమవారం స్థానిక మంచిపుస్తకం వద్ద నిర్వహించారు. వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి జోహార్లు అర్పించి మాట్లాడారు. కమ్యూనిస్టు నాయకులు కొంగర నరసింహం, బీమవరపు సుబ్బారావు, ఎం.జార్జి, లక్ష్మీనారాయణ, తిప్పారెడ్డి వెంకటేశ్వర్లు, పిన్నికి శ్రీనివాస్, లింగా వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

స్వామిత్వ శిక్షణ కార్యక్రమం ప్రారంభం

మద్దిపాడు: స్వామిత్వ ఫేజ్-2 కింద మండలంలో ఎంపికైన అన్నంగి, ఏడుగుండ్లపాడు, గార్లపాడు, కొలచనకోట, లింగంగుంట, మల్లవరం, పెదకొత్తపల్లి, రాచవారిపాలెం, ఇనమనమెళ్లూరు గ్రామ పంచాయతీలకు సంబంధించిన కార్యదర్శులు, ఇంజినీరింగ్ అసిస్టెంట్లు, డిజిటల్ అసిస్టెంట్లు, సర్వేయర్లు, వీఆర్‌ఓలకు రెండు రోజుల శిక్షణ కార్యక్రమం సోమవారం ప్రారంభమైంది. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఈఓపీఆర్‌డీ కె.రఘుబాబు మాట్లాడుతూ స్వామిత్వ పథకం ద్వారా కచ్చితమైన భూ రికార్డుల ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో ఇళ్లున్న కుటుంబాలకు రాత పూర్వక హక్కులు కల్పించవచ్చన్నారు.

మూడు లారీలు పట్టివేత

చీమకుర్తి రూరల్: రామతీర్థం ప్రాంతంలో మైనింగ్ బిల్లులు లేకుండా గ్రానైట్ ముడి రాళ్లను అక్రమంగా తరలిస్తున్న మూడు లారీలను సేల్స్‌ట్యాక్స్ అధికారులు పట్టుకున్నారు. వాటిని ఏపీఎండీసీ ప్రాంగణానికి తరలించారు.

తెలుగు ఉపాధ్యాయురాలికి ఘనంగా వీడ్కోలు

కొత్తపట్నం: స్థానిక బొమ్మిశెట్టి సీతమ్మ మెమోరియల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయురాలిగా పని చేస్తూ ఉద్యోగ విరమణ పొందిన ఎండ్లూరి ధనజ్యోతికి సోమవారం ఘనంగా వీడ్కోలు పలికారు. పాఠశాల హెచ్‌ఎం బి.శ్రీనివాసరావు అధ్యక్షతన ధనజ్యోతి దంపతులను సత్కరించారు.

ఉపాధి హామీ పథకాన్ని కాపాడుకుందాం

చీమకుర్తి: పోరాటాల ద్వారా సాధించుకున్న ఉపాధి హామీ పథకాన్ని తిరిగి పోరాటాల ద్వారానే కాపాడుకుందామని వ్యవసాయ కార్మిక సంఘ అధ్యక్ష, కార్యదర్శులు నెరుసుల వెంకటేశ్వర్లు, కంకణాల ఆంజనేయులు పిలుపునిచ్చారు. సోమవారం చీమకుర్తిలోని సీపీఎం కార్యాలయంలో నిర్వహించిన వ్యవసాయ కార్మిక సంఘ మండల సమావేశంలో వారు మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసి కూలీలను పొలం పనులకు దూరం చేసే ప్రయత్నం చేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు.

ఎంపీడీఓను కలిసిన సిబ్బంది

నాగులుప్పలపాడు: నాగులుప్పలపాడు ఎంపీడీఓగా బాధ్యతలు స్వీకరించిన తేళ్ల రవిని సోమవారం కార్యాలయ సిబ్బంది, సెక్రటరీలు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.